




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 8 జూన్ 2025


# ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ ఉక్కుపాదం

## ఇందిరమ్మ ఇళ్లకు కృత్రిమ ఇసుక వాడితే కఠిన చర్యలు : కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, నకిలీ ఇసుక ఉత్పత్తులకు చెక్ పెట్టే దిశగా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధ్యక్షతన వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను తప్పనిసరిగా టీజీఎండీసీ ద్వారా కొనుగోలు చేయాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కృత్రిమ ఇసుక వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. వెంటనే అవసరమైన ఇసుక పరిమాణాన్ని టీఎస్ఎండీసీకి అందించాలని, ఆర్డర్లు ఆన్లైన్ ద్వారా బల్క్ బుకింగ్ చేయాలని సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నక్క వాగు పరిసర ప్రాంతాల్లో ఇస్మాయిల్ఖాన్‌పేట్ బ్యా తోల్ ఆరట్ల ఏ డదనూరు పరిసరాల్లో నకిలీ ఇసుక తయారీదారులపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ ఇసుక రవాణాపై నిఘా మరింత బలపరచాలని సూచించారు. ప్రభుత్వ పర్మిట్ విధానం ప్రకారం జీరో పర్మిట్ విధానాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత ఉండకూడదని, అవసరమైనంత ఇసుకను అందుబాటులో ఉంచాలని సంబంధిత ఆర్డీవోలకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక రీచ్‌లు లేని దృష్ట్యా అవసరమైన చోట్ల టీఎస్ఎండీసీ ద్వారా సాండ్ బజార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవోలు, నారాయణఖేడ్ డీఎస్పీలు, పటాన్‌చెరు, సంగారెడ్డి అధికారులు, మైనింగ్, గ్రౌండ్ వాటర్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న మరుగుదొడ్లు!

: పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



మిగతా 5లో

# కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి

-20,000వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



మిగతా 5లో

# ప్రేమ పంచే బక్రీద్ పండుగ... ఎమ్మెల్యే అభినందనలు




మిగతా 4లో



# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




మిగతా 4లో

# అంధకారమయంగా బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడ

- వీధిలైట్లు లేకపోవడంతో కమ్ముకున్న చిమ్మ చీకట్లు
- భయాందోళనలో పారిశ్రామిక వాడ ప్రజలు

మిగతా 4లో



# సైలెంట్ కిల్లర్ బ్రెయిన్ ట్యూమర్

## నేడు ప్రపంచ మెదడు ట్యూమర్ దినోత్సవం

## డా. వి. బ్రహ్మ ప్రసాద్, న్యూరో సర్జన్ అపోలో హాస్పిటల్స్, సికింద్రాబాద్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :'బ్రెయిన్ ట్యూమర్ చాల ప్రమాదంగా మారుతోందని డా. వి. బ్రహ్మ ప్రసాద్, న్యూరో సర్జన్ అపోలో హాస్పిటల్స్ తెలిపారు. జూన్ 8 ప్రపంచ మెదడు ట్యూమర్ దినోత్సవం సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మ ప్రసాద్ మాట్లాడుతూ, సైలెంట్ కిల్లర్ గా మారిన ఈ బ్రెయిన్ ట్యూమర్ ప్రాణాలు పోయేంతవరకూ గుర్తించటం లేదు. దీంతో ఈ వ్యాధి వచ్చిన కేసులు ప్రాణాంతకమవుతున్నాయి. ప్రతి ఏటా ఈ బ్రెయిన్ ట్యూమర్ కేసులు పెరుగు తున్నాయని తెలిపారు. ప్రతీ ఏడాది కొత్తగా 12 వేల మంది ఈ బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారని గ్లోబల్ ఆస్పత్రి న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్చట్నాలి తెలిపారు. దాదావు 8 నుంచి 10 శాతం మంది ఈ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్నారు.ఇది ఎక్కువగా పిల్లలు, యువకులపై తీవ్ర ప్రభావం చూవుతోంది.యువకుల్లోనే ఎక్కువ....ఈ బ్రెయిన్ ట్యూమర్ యువకుల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా 25 నుంచి 35 సంవత్సరాలలోవు వారి ఈ వ్యాధి బారిన పడుతున్నారు. సకాలంలో దీనిని గుర్తించకపోవడం వల్ల చిన్న వయస్సులోనే చనిపోతున్నారు. ఈ బ్రెయిన్ ట్యూమర్ వచ్చిన వాళ్ళల్లో 3వ వంతు మంది అయిదు సంవత్సరా లలోపే చనిపోతున్నారు. సాధారణంగా అవగాహనా లోపం వల్ల మెదడు కణుతులు ప్రారంభదశలో సరిగ్గా కను క్కోలేకపోతున్నారు. పిల్లల్లో కూడా ఈ బ్రెయిన్ ట్యూమర్ ఎక్కువగా వస్తోంది 5 నుంచి 15 సంవత్సరాల లోవు పిల్లలో బ్రెయిన్ ట్యూమర్లు ఉంటున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు.ఎందుకు వస్తాయంటే..: మెదుడులో క్రమంగా పాతకణజా లాలు పోయికొత్త కణజాల సృూఎష్టి నిరంతరంగా జరుగుతుంటుంది. ఈ ప్రక్రియలో పాత కణజాలాలు పూర్తిగా సమసిపోకుండా మిగిలిపోతే బ్రెయిన్ ట్యూమర్ (మెదడు కణితి) వచ్చే అవకాశముంది. బ్రెయిన్ ట్యూమర్ వల్ల ఏదైనా భాగం దెబ్బ ట్యూమర్స్ అక్కడ పనితీరు మందగిస్తుంది.ఇవీ లక్షణాలు..కాలు లేక చేయి కదలికలు లేక స్పర్శ త గ్గిపోవచ్చు. తలనొప్పితో పాటు ఇన్ఫ్ లెన్స్ ఉంటుంది.. తలనొప్పితో పాటు ఒకొక్కటి రెండుగా కనిపించవచ్చు. తలనొప్పితో పాటు వాంతులు ఉండవచ్చు. ఒక్కోసారి ఒక కంటి చూవు, వినికిడి తగ్గిపో వచ్చు.120 రకాల ట్యూమర్లు ఉన్నాయి.. బ్రెయిన్ ట్యూమర్లు దాదావు 120 రకాలు ఉంటాయి. అన్ని రకాల ట్యూమర్లు రోగికి హానీ కల్గించేవే. అయితే వాటిని ముందుగా పసిగట్టి చికిత్స చేయించుకుంటే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశముంది. ట్యూమర్లలో బినైన్ ట్యూమర్లు ప్రాణాంతకమైనది. వుర్రెలోపల బినైన్ ట్యూమర్ కూడా ప్రమాదకరమే. ఈ రెండు ట్యూమర్స్ చికిత్స చేయడం కష్టం. అయితే ట్యూమర్లను ముందుగా గుర్తిస్తే తొలగించడానికి బ్రెయిన్ ట్యూమర్ ఉన్న స్థానాన్ని సరిగ్గా కనుక్కొని వాటిని తొలగించడా నికి ఇప్పుడు వీలుంది. ట్యూమర్ గురించి అవగాహన కల్గించి, చికిత్స గురించి ముందుగా రోగికి తెలియజేయాలి.

# అవార్డు గ్రహీతలను సన్మానించిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీకి చెందిన వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కరాటే మాస్టర్ డాక్టర్ డి. రాము మరియు బ్లాక్ బెల్ట్ ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు గ్రహీత డి. హన్స్విని శనివారం రాజ్ భవన్ లో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను గవర్నర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దృూఎఢ సంకల్పంతో అరుదైన రికార్డ్ నెలకొల్పిన కరాటే మాస్టర్ డాక్టర్ రాము ను అతి చిన్న వయసులో మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డును దక్కించుకున్న ఆయన కుమార్తె హాంస్విని ప్రత్యేకంగా అభినందించారు. ఇకముందు ఎన్నో రికార్డులను అధిగమిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పి. నరేష్ యాదవ్ , పి. జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపారవేత్త ప్రాణాలు కాపాడిన.. కిమ్స్ కొండాపూర్ వైద్యులు

## మలేరియా, డెంగ్యూ, సెప్సిస్ సమస్యలు, 23 రోజుల చికిత్స అనంతరం కోలుకున్న బాధితుడు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: 60 ఏళ్ల వయసున్న ఉదయ్..స్వస్థలం కాకినాడ. 20 ఏళ్లకు పైగా ఆఫ్రికా ఖండంలోని ఘానా దేశంలో వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు.అక్కడ తీవ్రంగా ఫాల్సిపారం మలేరియాకు గురయ్యారు. ఆ తర్వాత సెప్సిస్ సమస్య వచ్చింది. దాంతో ఎక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్(ఏఆర్డీఎస్) రావడంతో..ఆయనకు ఊపిరి అందని పరిస్థితి ఏర్పడి కోలుకోకపోవడంతో, తప్పనిసరి పరిస్థితు లలో అక్కడి వైద్యులు కిమ్స్ కొండాపూర్ వైద్యుల ను సంప్రదించి వారి సూచనల మేరకు అక్కడే ముందుగా వెంటిలేటర్ మీద పెట్టారు. ప్రత్యేక విమానంలో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రికి తరలించారు.ఈ సంక్లిష్టమైన మిషన్ను డాక్టర్ డి. వి. రామ కృూఎష్ణ, మెడికల్ ఆపరేషన్స్ బృూఎందం అత్యుత్తమ సమన్వయంతో, ఆయనను పరీక్షించి వెంటనే చికిత్స ప్రారంభించి ప్రాణాలు కాపాడినట్లు ఇంటర్నల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రవిశేఖర్ రెడ్డి,కన్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ పంకజ్ సంబంధించిన వివరాలు తెలిపారు. ఆఫ్రికా ఖండంలోని ఘానా దేశంలో తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయనను చార్టర్డ్ విమానంలో హైదరాబాద్ తీసుకొచ్చాం. ఇందుకు ఏకంగా 16 గంటల వరకు సమయం పట్టింది. రోగి 35వేల అడుగల ఎత్తున కూడా వెంటిలేటర్ మీదే ఉన్నారు. ఇక్కడకు వచ్చిన తర్వాత ఆస్పత్రికి చెందిన దాదావు అన్ని వైద్య విభాగాల నివుణులు కలిసి ఆయనకు చికిత్స ప్రారంభించి ఆయనను కంటికి రెప్పలా కాపాడుకున్నారు.ఇంటర్నల్ మెడిసిన్ నివుణుల తో పాటు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ చికిత్సలు 24రోజుల పాటు అందించారని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి వివరించారు. ఏమాత్రం ఊహించ లేని పరిస్థితుల్లో, సరిహద్దుల తో సంబంధం లేకుండా కూడా దాన్ని ఉపయోగించగలగాలి.ఈ మిషన్కు 48 గంటల ముందస్తు ప్రణాళిక, ఖచ్చితమైన క్లినికల్ సమన్వయం తీవ్ర ఒత్తిడిలో మా బృూఎందం మొత్తం సంసిద్ధంగా ఉండి, ఉదయ్ ను ఎలాగైనా కాపాడాలన్న సంకల్పంతో చికిత్సలు చేసిందని రీజనల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ విన్నమాల తెలిపారు. చికిత్సలో ఇంటర్నల్ మెడిసిన్ విభాగాధిపతిడాక్టర్ రవిశేఖర్ రెడ్డి, క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ పంకజ్ తో పాటు,పల్మనాలజిస్ట్ డాక్టర్ జి.అవినాష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ పి. శ్యాం సుందర్ రెడ్డి ,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సి.శ్యామ్ సుందర్ రావు, సాంక్రమిక వ్యాధుల నివుణుడు డాక్టర్ పాటిల్ ప్రతీక్ యశ్వంత్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ పబ్బిశెట్టి తదితరులు ఉన్నారు.

# సహనానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీక బక్రీద్

## వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌బక్రీద్ పర్వదినం సందర్భంగా వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జహంగీర్‌నగర్‌లో ముస్లిం సోదరులను కలుసుకొని వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ ధానధర్మాలు చేస్తు పేదల ఆకలి తీర్చే పండుగ బక్రీద్ అని ఈ సందర్భంగా కార్పోరేటర్ పేర్కొన్నారు. సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నూతన సి.ఐ మహేష్‌గౌడ్‌కు సామ మహేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌వనస్థలిపురం నూతన సి.ఐ గా బాధ్యతలు చేపట్టిన సి.ఐ మహేష్‌గౌడ్‌ను టి. పిసిసి రాష్ట్ర నాయకులు సామ మహేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ కి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్య, శ్రీకాంత్‌గౌడ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయనగర్ పార్క్‌ను పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ పార్క్‌ను శనివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులు వివరించారు. త్వరలోనే పార్కులో ఉన్న సమస్యలను పరిష్కరించి పార్కును అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హామీ ఇచ్చారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం



కాప్రా, మేజర్ న్యూస్:శనివారం వీఆర్ సీ కన్వెన్షన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గజ్జి రాంబాబు ఉపేంద్రమణి దంపతుల కుమారుడు సృూఎజన్- దివ్య ల వివాహ వేడుకకు మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ హజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చక్రవర్తి, సాయి కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగులో అధిక నష్టాలకు ఫుల్ స్టాప్ పెట్టే ఆధునిక పరిష్కారం




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : వ్యవసాయ రంగానికి విస్తృత సేవలందిస్తున్న బేయర్ సంస్థ, వరి సాగులో అత్యధికంగా నష్టాన్ని కలిగించే కాండం తొలుచు పురుగుల నివారణకు 'బికోట' అనే సరికొత్త కీటకనాశకాన్ని విడుదల చేసింది. ఇది మామూలు మందుల కంటే త్వరగా పని చేసి, చాలా ఎక్కువకాలం వరకూ పంటకు రక్షణ కల్పిస్తుంది. పంజాబ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ వంటి కీలక వరి ఉత్పత్తి రాష్ట్రాలలో ఈ మందు జూన్ నుంచి అందుబాటులోకి వస్తోంది.బికోట వినియోగంతో వరి వేర్ల బలకూ సహకారం లభించడంతో పాటు, పిలకల ఎదుగుదలకు సహకరిస్తుందని బేయర్ తెలిపింది. ఇది సమగ్ర సస్యరక్షణ విధానాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా, ఇతర ప్రయోజనకర పురుగులపై దుష్ప్రభావం చూపకుండా పనిచేస్తుంది. రైతులు తమ సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకోవచ్చు. ఒకే ఒక్కసారి వాడినా బికోట వల్ల వచ్చే లాభాలు ఎక్కువకాలం ఉండడం విశేషం.సంస్థ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ మందు గుళికల ఫార్ములేషన్‌లో ఉండటం వల్ల పొలాల్లో సులభంగా పిచికారీ చేయవచ్చు. రైతులు దీన్ని సులభంగా పొలానికి పరిచే విధంగా రూపొందించారని, రైతు జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా బేయర్ పనిచేస్తోందని క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు తెలిపారు.

# కేపిఎస్ అధ్యక్షులు కొత్తగొల్ల శేఖర్ కు ఘన సన్మానం
## – సన్మానించిన జిల్లా కురుమ సంఘం సభ్యులు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామ పరిధిలో గల పట్నం హైవే హోటల్ యందు జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బురుగడ్డ నగేష్ కురుమ, కురుమ కుల పెద్దలందరి సమక్షంలో ఎంఆర్ఎఫ్ కంపెనీలో నూతనంగా ఎన్నికైనటువంటి ఎంఆర్ఎఫ్ కార్మిక పోరాట సమితి అధ్యక్షులు కొత్త గొల్ల శేఖర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా పూల హారాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ కురుమ మాట్లాడుతూ మీరు ఇలాగే కార్మికుల కోసం పోరాడుతూ కార్మిక యూనియన్ అధ్యక్షులుగా మరియు ఇక పై స్థాయి పదవులలో అంచలంచెలుగా ఎదుగుతూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు ఓబీసీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు తాటిపల్లి పాండు కురుమ, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు కల్వగడ్డ మల్లన్న కురుమ, గ్రామ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆందోల్ కృష్ణ కురుమ, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ పెద్ద గొల్ల నగేష్ కురుమ, సంగారెడ్డి నియోజకవర్గ కురుమ యువత అధ్యక్షులు కొత్త గొల్ల సోమశేఖర్, బీసీ యువత జిల్లా అధ్యక్షులు గోరుగంటి రమేష్, ఎంఆర్ఎఫ్



కార్మిక యూనియన్ ఉపాధ్యక్షులు డి.విట్టల్, యూనియన్ నాయకులు కిరణ్, కోడూరు శ్రీశైలం, మండల కురుమ యువత అధ్యక్షులు సంగమేశ్వర్, కోడూరి మోహన్, కురుమ సంఘం జిల్లా నాయకులు హస్నాబాద్ మల్లేశం, కురుమ సంఘం మండల్ నాయకులు కాశీపురం ఆంజనేయులు, తోగర్ పల్లి రాజు, కోడూరి మధు, అశోక్, మరియు కురుమ కుల సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ కోలన్ రోజా బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో శనివారం శ్రీ పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు పుండరీకం శైలజ ఆధ్వర్యంలో అర్చకులు నాగార్జున చార్యులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రోజా రాణి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో మున్సిపల్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి, , నాయకులు బి.జైపాల్ రెడ్డి, కాలనీ మహిళలు స్థానికులు పాల్గొన్నారు.



# బీరప్ప జాతర నిర్వహణ కోసం ఆర్థిక సాయం : పడమటి అనంత్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఈనెల 8న బీరప్ప జాతర నిర్వహిస్తున్నారు. జాతర నిర్వహణ కోసం అన్నదాన కార్యక్రమానికి బి ఆర్ ఎస్ యువ నాయకులు పడమటి అనంత్ రెడ్డి 25 వేల రూపాయల నగదును యాదవ సంఘానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర నిర్వాణ కోసం తన వంతు సహాయం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. యాదవ సంఘం తరఫున జాతర నిర్వ హణకు సహాయం చేసిన అనంత్ రెడ్డికి సంఘం తరఫున గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అనంత్ రెడ్డికి దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నరు. యాదవ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్ర మంలో జాతర నిర్వాహకులు యాదవ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొ న్నారు.

# బడి బాటలో పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు ఘనంగా ప్రారంభించారు..ప్రభుత్వ పాఠశాలలోనే విలువతో కూడిన విద్య,నైపుణ్య పట్టుదలతో విద్యార్థులు చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు.చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చేరి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎందరో మహానుభావులు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, ఉన్నత స్థాయికి చేరి స్వచ్ఛందంగా పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన సందర్భాలు ఉన్నాయి.కెసిఆర్ ప్రభుత్వం లో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారు.ప్రభుత్వ పాఠశాలలకు అండగా తమ వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చిన చిమ్ముల,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండగ



రేగోడు సూర్య మేజర్ న్యూస్ : బక్రీద్ పండగను పురస్కరించుకొని నూతన వస్త్రాలను ధరించి శోభాయమానంగా బయలుదేరి ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లిం సోదరు శనివారం మండల కేంద్రమైన రేగోడు తో పాటు మండలంలోని కొత్వాల్ పల్లి, లింగంపల్లి, జగిర్యాల, గజ్వాడా తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండగ ప్రత్యేక ప్రార్థనలను చేశారు.ఖాజీ హామిదోద్దీన్ ఖాతిబ్ పుస్తక పఠనం చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం కుల మతాలకు అతీతంగా పండగ శుభాకాంక్షలు తెలియజేసుకోన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో
## జనుము విత్తనాల పంపిణీ




రేగోడు మేజర్ న్యూస్: ప్రథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రేగోడులో శనివారం పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు జనుము విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నర్సింలు, పిఏసిఎస్ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కళ్యాణం మహోత్సవం

కుల్చారం మేజర్ న్యూస్...... మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం ఘనంగా కన్నుల పండగ జరుపుకున్నారు అనంతరం అభిషేకము అలంకరణ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్త పట్వారి ప్రసాద్ పంతులు పురోహితుల కోలాచల శ్రీనివాస్ శర్మ వేదమంత్రాలతో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖం లేదా జేష్ఠ మాసంలో కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని పూజిస్తే సకల లాభాలు కలుగుతాయని స్వామివారి కృపా కటాక్షం వెంకటాపూర్ గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్వారి ప్రసాద్ పంతులు కోలాచల శ్రీనివాస్ శర్మ సునీల్ శర్మ గ్రామ ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రేమ పంచే బక్రీద్ పండుగ...ఎమ్మెల్యే అభినందనలు



పటాన్ చేరు మేజర్ న్యూస్ : బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్యాగానికి చిన్న మైన బక్రీద్ పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరి సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర మాసంలో ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అని



మరోమారు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మండల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి మండలంలో ,పల్లె పల్లెలో బడిబాట కార్యక్రమం.




వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ గోవింద్ రెడ్డి తెలిపినారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అందరూ ఇల్లు ఇల్లు తిరుగుతూ, ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్యా సౌకర్యం అందుకోవాలని, 14 ప్లస్ వయసు ఉన్నవారు ఓపెన్ టెన్త్, 15 ప్లస్ ఉండి ,బడి మానేసిన విద్యార్థులను ఓపెన్ ఇంటర్లో చేర్పించాలని ,ఏమి చదువుకునని వారు, కుటుంబ సభ్యులు గానీ, సెల్ఫ్ గ్రూపులతో గానీ ,చదవడం రాయడం ,నేర్చుకోవాలని ప్రచారం నిర్వహించినారు. గ్రామసభ నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,ఎంఈఓ గోవింద్ రెడ్డి ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొండాపూర్ మండలానికి మహర్దశ

◆ త్వరలో ఇండస్ట్రియల్ పార్కులు ◆ యువతకు ఉద్యోగ అవకాశాలు : కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి

కొండాపూర్ మేజర్ న్యూస్ : అభివృద్ధి సంక్షేమ ఎజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి తెలిపారు. త్వరలో కొండాపూర్ మండలానికి ఇండస్ట్రియల్ పార్కులు రాబోతున్నాయని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయని పరిశ్రమల ఏర్పాటుకు దేశంలోనే బెస్ట్ పాలసీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు చేసి పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నరు. కొండాపూర్ మండలం మీదుగా త్రిబుల్ ఆర్ రోడ్డు కూడా వెళ్తుందని అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు మండలానికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 500 కే గ్యాస్. రెండు లక్షల రుణమాఫీ. ఉచిత రేషన్ సన్న బియ్యం పంపిణీ. రేషన్ కార్డులు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు. శాశ్వత భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం. యువత స్వశక్తితో ఎదిగేందుకు రాజీవ్ యువశక్తి. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. టీపీసీసీ వర్కింగ్



ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. మండల కాంగ్రెస్ నాయకుల ప్రజల సహకారంతో కొండాపూర్ మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు.

## సొంతింటి కలను సహకారం చేస్తున్న ప్రభుత్వం..
## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్




బెజ్జంకి,మేజర్ న్యూస్: సొంత ఇంటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం సహకారం చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి తో కలిసి అయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకునేవారు 400పీట్లకు తగ్గకుండా 600 పీట్లకు మించకుండా నిర్మాణం చేపట్టి ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ శాఖాధ్యక్షుడు దయ్యాల ఐలయ్య,ఏఎంసి డైరెక్టర్ పులి సంతోష్,బైర సంతోష్,బోయినపల్లి శ్రీనివాసరావు,సురేష్,పోశయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ మాత ను దర్శించుకున్న బండ ప్రకాష్



మర్కుక్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ గుడిలో కనకదుర్గ మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శనివారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ హాజరై దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బక్రీద్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.

## అంధకారమయంగా బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడ
## - వీధిలైట్లు లేకపోవడంతో కమ్ముకున్న చిమ్మ చీకట్లు
## - భయాందోళనలో పారిశ్రామిక వాడ ప్రజలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడ అంధకారమయంగా మారింది. ఎండ్రిచ్ ఏరియాతోపాటు పారిశ్రామిక వాడ గత కొన్ని నెలలుగా చీకట్లోనే మగ్గుతున్నది.బొల్లారం మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేయడంలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన... పారిశ్రామిక వాడలో సైతం వీధిలైట్లు ఏర్పాటు చేయని దుస్థితికి కారణమవుతున్నారని పారిశ్రామికవాడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనీస అవసరాలను తీర్చడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని మండిపడుతున్నారు. రాత్రి అయిందంటే చాలు చీకట్లో అలుముకుంటున్నాయని, పరిశ్రమల్లో పనులకు వెళ్లే మహిళలు, యువకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితుల్లో నెలకొంటున్నాయని వాపోతున్నారు.ఇప్పటికే అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు మారాయని, వీటికి తోడు వీధిలైట్లు లేకపోవడంతో రోడ్డుపైన ఆకతాయిల అల్లర్లు, చిల్లర దొంగతనాలు జరుగుతున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భయం గుప్పెట్లో రాకపోకలు సాగిస్తున్నామని ఇప్పటికైనా అధికారులు సమస్యను గుర్తించి పరిష్కరించాలని పారిశ్రామిక వాడ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పన్నులు చెల్లించని వారికి నోటీసులు అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోనీ పన్నులు సకాలంలో చెల్లించని బకాయి దారులకు మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డు ఆఫీసర్లు ఇంటింటికి వెళ్లి నోటీసులు జారీ చేశారు. పన్ను చెల్లింపుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సకాలంలో పన్ను బకాయిలు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అధికారులు స్థానిక ప్రజలకు కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వినోద్, బకాయి దారులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న మరుగుదొడ్లు!
# పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



సంగారెడ్డి, మేజర్ న్యూస్ : సంగారెడ్డి నూతన బస్టాండ్ వద్ద మరుగుదొడ్ల కాంప్లెక్స్ యాత్రికులకు నరకయాతనను తలపిస్తోంది. శుభ్రతా నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా అక్కడి పరిసరాలు దుర్వాసనతో ముస్తాబై ప్రయాణికులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్నాయి.

బస్టాండ్ సమీపంలో ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్ల వద్ద మురికి నీరు బయటకు వస్తూ రోడ్డుని తడుపుతుంది. ఈ దృశ్యాన్ని చూస్తే అక్కడికి వెళ్ళడానికి కూడా ప్రయాణికులు వెనకాడుతున్నారు. "అవసరానికే వెళ్లినప్పటికీ అక్కడ దూరంగా నిలబడటం కూడా కష్టంగా మారింది," అంటూ ఓ ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఇంతటి దురవస్థకు కారణమైన మరో అంశం ౹ పరిసరాల్లో నిలిచిపోయిన చెత్త. డస్ట్‌బిన్లు లేకపోవడంతో ప్రయాణికులు వినియోగించిన వస్తువులను అక్కడికక్కడే వేస్తుండటంతో మరింత అపరిశుభ్రత పెరిగింది. పరిసరాల్లో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, రోజూ వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రదేశం ఇలా ఉండడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు.

స్థానికులు, ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పట్టించుకునే స్థితిలో అ ర్టీసీ అధికారులు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. "స్వచ్ఛ భారత్, శుభ్రత ప్రచారాలు కేవలం పోస్టర్లకే పరిమితమైపోతున్నాయా?" అంటూ కొందరు సాక్షాత్కారంగా ప్రశ్నిస్తున్నారు.

అధికారులు తక్షణమే స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని, బస్టాండ్ వద్ద కనీస పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# మండల బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక..

రామాయంపేట మేజర్ న్యూస్ : మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రభారీగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాగి రాములు మాట్లాడుతూ మోడీ గత 11 సంవత్సరాలలో కాంగ్రెస్ 60 సంవత్సరాల చేసిన అభివృద్ధిని దాటిందని అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో గెలుపొందాలని కోరారు.అనంతరం మండల నూతన కార్యవర్గమును ఎన్నుకున్నామన్నారు. ఉపాధ్యక్షులుగా తీగల స్వామి గౌడ్,పొన్నబోయిన ప్రవీణ్ కుమార్,పప్పుల సిద్ధరామ్ రెడ్డి, మాదావత్ నరేష్,ప్రధాన కార్యదర్శులుగా నరేష్ మహంకాళి,దొంతర బోయిన శ్రీకాంత్,కార్యదర్శులుగా అక్కల నవీన్,నెంటూరి రమేష్,శేరి స్వప్న,ముష్టి శంకర్,కార్యవర్గ సభ్యులుగా నక్క



స్వామి,మావురం లక్ష్మణ్, పోల్ పెద్ద శీను, పెంజర్ల ఎల్లం,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు శంకర్,రేగుల కుమార్,బక్కోల్లకుమార్, ప్రణయ్ కుమార్, రమేష్, రామ చంద్రం,సతీష్,స్వామి, మధు,శీను,భాస్కర్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సుపరిపాలన సదస్సు సమావేశం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగయ్యపేట గ్రామంలో పోలంపల్లి పెంటయ్య గార్డెన్స్ లో ప్రధానమంత్రి 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రబారిగా విచ్చేసిన చంద్రం గౌడ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రబారి చందనం గౌడ్ కార్యకర్తలకు శక్తి కేంద్రం





ఇంచార్జ్ లకు బూత్ అధ్యక్షులకు రాబోయే చేసే కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి కొల్చారం మండల పార్టీ అధ్యక్షుడు ఘన్పూర్ హరీష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు ఈ 11 సంవత్సరాల లో ఈ దేశానికి మరియు ఈ రాష్ట్రానికి చేసిన మేలు , సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని ,భారత దేశాన్ని ప్రపంచంలో నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఏర్పడడానికి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మకైనా నాయకత్వం ఉపయోగపడిందని, అదేవిధంగా ఆపరేషన్ సిందూర్ నిర్ణయం చారిత్రాత్మక విజయం సాధించిందని అలాగే ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశాన్ని చూసే విధంగా చేసిందని, ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సింధు ప్రపంచం వ్యాప్తంగా కొత్త ఓరవడిని సృష్టించిందని ప్రధానమంత్రి అని చెప్పారని తెలియజేయడం జరిగింది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుంచి ప్రతి బూతులు ఐదు మొక్కలు నాటాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మండల పార్టీ ఉపాధ్యక్షులు రవి గౌడ్, వంజరి ఏగొండ, యేల్కుర్తి వెంకట్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పల్లె రవికాంత్ , చిట్కుల యాదగిరి మరియు మండల కార్యదర్శి బోయిన నాగరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కే పూల్ సింగ్, మండల సీనియర్ నాయకులు, పుట్టి ప్రకాష్, మహేష్ యాదవ్, రాజు గారి కృష్ణ, సాయిబాబా గౌడ్, శివప్ప గారి సతీష్, పెద్దన్న గారి మధుసూదన్ గౌడ్, తలారి శ్రీనివాస్, మానయ్య మాందాపూర్ బూత్ అధ్యక్షులు తలారి శేఖర్, యెనిగండ్ల బూత్ అధ్యక్షులు మంగలింగం, శ్రీశైలం యాదవ్, తుక్కాపూర్ బూత్ అధ్యక్షులు ఆయిల కృష్ణ, చిన్న ఘనపూర్ బూతు అధ్యక్షులు నాయకోటీ గోవర్ధన్, రంగంపేట బూత్ అధ్యక్షులు సాయికుమార యువమోర్చా నాయకులు అరుణ్ గౌడ్, సంగమేశ్వర్, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి

## -౨౦,౦౦౦వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం దాదిగూడ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ కార్యకర్త ఎంకిరి గారి వెంకటేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి శనివారం దాదిగూడ గ్రామానికి వెళ్లి వెంకటేష్ ఆరోగ్యంపై ఆరా తీశారు. త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతాపరెడ్డి, జగన్ రెడ్డి, పల్నాటి శ్రీనివాస్, రమేష్, అశోక్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బడిబాటకు బయలుదేరిన ఉపాధ్యాయులు



కోహెడ మేజర్ న్యూస్:మండలంలోని ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వారి వారి గ్రామాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన,రెండు జతలు యూనిఫార్మ్ టెక్స్ బుక్స్ నోట్ బుక్స్ కూడా ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్నాము అని తెలుపుతూ ఇంటింటికి తిరిగి మీ యొక్క పిల్లలను మా గవర్నమెంటు పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.మీ విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు,మీరు ప్రైవేటు పాఠశాలలలో ఖర్చు చేసే డబ్బులను ఆదా చేస్తే వారి పై చదువులకు పనికి వస్తాయి,కావున అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల కు మీ విద్యార్థులను పంపి వారి యొక్క ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయగలరని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు

# పాములపర్తి దుర్గామాత టెంపుల్ వద్ద మహా అన్నదానం



మర్కుక్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శనివారం పాములపర్తి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మ్యాకల చంద్రకళ కనకయ్య ముదిరాజ్, చిన్న బోయిని సావిత్రి కృష్ణ ముదిరాజ్ దంపతుల ఆధ్వర్యంలో దుర్గ మాత ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు మహేష్, మురళి ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# చేతివృత్తుల వారికి న్యాక్ సంస్థ చేయూత

● ఒక్కరోజు శిక్షణతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలు ● రాష్ట్ర ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలి

● తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎస్ చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:అసంఘటిత రంగంలో ఉన్నటువంటి కార్మికులకు నిరంతరం వారి పక్షాన నిలబడుతూ కార్మికుల యొక్క అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందనీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎస్ చారి తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సదుపాయాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.అందులో భాగంగానే న్యాక్ సంస్థ ద్వారా వివిధ రకాలైన వృాఎత్తులకు సంబంధించి వన్ డే ట్రైనింగ్ సదుపాయాన్ని కల్పించి గుర్తింపుగా ధ్రువీకరణ పత్రాలు అంద చేయడం జరుగుతుందన్నారు. ఆయా రంగాల్లో పనిచేస్తున్న టువంటి వారికి మెలకువలు నేర్పించి వృాఎత్తి రంగాలలో తమ యొక్క ప్రావీణ్యాన్ని పెంచుకొని సమాజంలో గౌరవంగా జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ధ్రువీకరణ పత్రాలు దోహదపడతాయన్నారు. అలాగే వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తూ కార్మికులను ఏకతాటిపై నడిపిస్తున్న న్యా క్ (ఎన్ ఎ సి ) సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో సరైన గుర్తింపు లేకుండా ఎలక్ట్రిషన్, ప్లంబర్స్, పేయింటర్స్ కార్పెంటర్స్, టైలరింగ్ మరియు మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. . వీరికి పని అనుభవం తప్ప ఎలాంటి గుర్తింపు సర్టిఫికెట్స్ లేవన్నారు . ఇప్పుడు మారుతున్న కాలంలో సర్టిఫికెట్ యొక్క అవసరం చాలా వున్నదనీ, కేవలం 1 రోజు ట్రైనింగ్ తో మీరు సర్టిఫికెట్ సంపాదించుకునే గొప్ప అవకాశం న్యాక్ సంస్థ మీకు కల్పిస్తుందన్నారు. ఆసక్తి ఉన్నవారు వెంటనే 9000555897 నంబర్ సంప్రదించి పూర్తి వివరాలు పొందాలని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎస్ చారి సూచించారు.

## కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్‌గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ అభివృాఎద్ధికి కృాఎషి చేయనున్నట్లు మండలి నూతన చైర్మన్ గా ఎన్నికైన ఈదుల కంటి సత్యనారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, కార్యనిర్వహణ అధికారి లావణ్య ఆధ్వర్యంలో చైర్మన్ కార్యాలయంలో నిర్వహించిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయ చైర్మన్ గా ఎన్నిక కావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ,ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధు యాష్కి గౌడ్కు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ధర్మకర్తల సహకారంతో దేవాలయం అభివృాఎద్ధికి కృాఎషి అయినట్లు తెలిపారు. దేవాలయం అభివృాఎద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. దేవాలయం అభివృాఎద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలవనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఎనుముల రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,దిండు ప్రవీణ్ గౌడ్, దుర్గారెడ్డి, కే. కవిత, సంతోష్ కుమార్ ,బండి గారి శ్రీనివాస్ గౌడ్ ,ఓరుగంటి నరేష్, విష్ణువర్ధన్ రెడ్డి, సింగంశెట్టి శ్రీనివాస్, పూల నాగరాజ్, తోకటి కిరణ్ ,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొనగా పలువురు నూతన చైర్మన్ గా ఎన్నికైన సత్యనారాయణ రెడ్డిని శాలువలతో సత్కరించారు.



## 'తల్లిదండ్రులను సంస్మరించుకోవడం గొప్ప!' : డా.కేవీరమణాచారి



ముషీరాబాద్,మేజర్న్యూస్ : కిన్నెర ఆర్ట్ థియేటర్స్, వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతిని త్యాగరాయగానసభలో నిర్వహించారు.'డా.వాసాప్రభావతి జీవన సాఫల్య ప్రతిభా పురస్కారాన్ని'- ఆచార్య అనుమాండ్లభూమయ్య(తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ)కి ప్రదానం చేసారు.'డా.వాసాప్రభావతి గురుదేవోభవ గురుపురస్కారం'-ఆచార్యసూర్యాధనుంజయ్(వీరనారి చాకలి ఐలమ్మ మహిళావిశ్వవిద్యాలయం, వీసీ)కి ప్రదానం చేసారు.ఘనంగా సత్కరించారు. వాసాప్రభావతి రాసిన నాటకాలు,కథలు, కవిత్వం గొప్పవని,రాయడమేగాక రచయిత్రులకు 'లేఖిని'-వేదికను ఇచ్చి సాహితీకార్యక్రమాల నిర్వహణచేసిన ప్రభావతి నాయకత్వం కీర్తింపదగినదని డా.కేవీరమణాచారి(తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు) .'వాసా' కూతురు మీనాక్షి తన మాతృమూర్తి వాసాప్రభావతి జయంతిని నిర్వహించడం గొప్పవిషయమని కీర్తించారు.డా.వోలేటి పార్వతీశం, శైలజామిత్ర,గుడిపాటి వెంకటేశ్వర్లు,.పొత్తూరి సుబ్బారావు అతిథులుగా పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ

### కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసి నగర్ రేషన్ షాప్ ముందు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, డివిజన్ బిజెపి అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు నరేందర్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాల నేపథ్యంలో దేశంలో ఉన్న పేదలందరికీ మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న విషయాలు ప్రజలకు తెలవక రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందన్న భ్రమలో ఉంటున్నారని అందుకే ప్రతి రేషన్ షాప్ లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, కుమార చారి, శ్రీనాథ్, కవిత, కమల్, శ్రీకాంత్, సుబ్బారావు, రాహుల్, రమేష్, సిరి తదితరులు పాల్గొన్నారు...



## డ్రైనేజీ,సిసి రోడ్ల సమస్యలు పరిష్కరిస్తా

### కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా మేజర్ న్యూస్:కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో డ్రైనేజీ, అంతర్గత సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు.శనివారం శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కాలనిలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, అస్తవ్యస్తంగా ఉన్న సిసి రోడ్ల సమస్యలతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీధి దీపాల నిర్వహణ అధ్వాన్నంగా మారిందని కార్పొరేటర్ స్వర్ణరాజ్ దృాఎష్టికి తీసుకెళ్లారు. జిహెచ్ఎంసి అధికారులతో సమీక్షించి ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కాలనీలో డ్రైనేజీ లీకేజీ సమస్యలను జలమండలి అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని తెలిపారు. రాబోయే వర్షాకాలం ని దృాఎష్టిలో ఉంచుకుని కాలనీలో ఎలాంటి సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సహాయం



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ డివిజన్ వినాయక నగర్ కి చెందిన వడ్డేపల్లి కృాఎష్ణ కుమారుడు వడ్డేపల్లి అఖిల్ ఇటీవల అనారోగ్య కారణంతో మరణించాడు.సమాచారం తెలుసుకున్నఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజుశనివారం మృాఎతుడి కుటుంబాన్ని పరామర్శించి,రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల్ మరణించడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుగురి శ్రీకాంత్,లింగంపల్లి ప్రభాకర్, కుందనపల్లి రాజు, పెద్దుల కృాఎష్ణ, మామిండ్ల రాజు, హరి, సుధాకర్, వడ్డేపల్లి నర్సింహా, గణేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగూడ లోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం మైనార్టీ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ వేడుకలకు ముఖ్య అతిథులుగా ముస్లిమ్ సోదరులతో కలిసి నమాజ్ ప్రార్థనల్లో ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద తదితరులు పాల్గొన్నారు

# ఓఈసిడి అంతర్జాతీయ సదస్సు నుంచి డైరెక్టర్ కేశవులను తొలగించాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ కాలం నుంచి తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఎండి గా 10 ఏళ్లు కొనసాగిన డాక్టర్ కేశవులు అక్రమాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్ ధారావత్ డిమాండ్ చేశారు. ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే ఓఈసీడి అంతర్జాతీయ సదస్సు నుండి సైతం ఇతను తొలగించాలని ఆయన కోరారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శనివారం మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కేశవులు నిబంధనలకు విరుద్ధంగా జీవోలు తెచ్చుకొని డిప్యూటేషన్ పై పది సంవత్సరాలుగా ఓ ఈ సి డి( ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్మెంట్) డైరెక్టర్ గా, సీడ్ కంపెనీ ఎండిగా కొనసాగుతున్నాడని తెలిపారు. గత ప్రభుత్వంలోని మంత్రులు పోచారం శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి లకు లక్షలలో డబ్బులు ముట్ట చెప్పి ఈ పదవుల్లో కొనసాగినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇతని లీలలు తెలిసిన ముఖ్యమంత్రి ,సీడ్ కంపెనీ ఎండి పదవిని తొలగించిన, ఓఈసిడి డైరెక్టర్ గా మాత్రం కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ సదస్సులు పేరిట దాదావు 20 దేశాలు తిరిగి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడని ఆవేదన చెందారు. కనుక ఇతని అవినీతిపై వ్యవసాయ యూనివర్సిటీ విసి, వ్యవసాయ మంత్రి , ప్రిన్సిపల్ సెక్రటరీ , సీడ్ కార్పొరేషన్ చైర్మన్ లను కలిసి నట్లు తెలిపారు. ఈ శాఖ ఆఫీసు నుండి తన ఇంటి ఉద్యోగులకు జీతాలు సైతం చెల్లిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరపాలని కోరారు. కావేరి, మైక్రో, నూజివీడు వంటి విత్తన కంపెనీలతో మిలాకత్ అయ్యి కోట్ల రూపాయల దండుకుంటున్నాడని చెప్పారు. తనను వెంటనే డైరెక్టర్ పోస్ట్ నుంచి తొలగించి మాతృవి సంస్థకు వెంటనే పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# ఘనంగా ఎస్వీరామారావు జన్మదిన వేడుకలు

ముషీరాబాద్,మేజర్న్యూస్ :'అక్షర తపస్వి' ఆచార్య ఎస్వీరామారావు 85 వ జన్మదినోత్సవాన్ని తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించారు.ఎస్వీ రచించిన శతజయంతి సాహితీమూర్తులు(పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.),విమర్శనారామం సమగ్ర సాహిత్య సమాలోచన(డా .ఆర్.అనంతపద్మనాభరావు-పుస్తకాన్ని ఆవిష్కరించారు.).గోలకొండ సాహితీవై భవం-సాహితీరూ పకాన్నిప్రదర్శించారు. తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు,సురేశ్ చంద్ర శర్మ, ఆచార్య టి.గౌరీశంకర్ ,ఆచార్య సాగి కమలాకరశర్మ అతిథులుగా హాజరయ్యారు.డా. .29సాహితీసంస్థల అధినేతలను ఈ సందర్భంగా సత్కరించారు. భీమన్నసాహితీనిధి హైమవతి భీమన్న ,డా.లలిత వాణి సాహితీజిగీష,రఘుశ్రీ మానస ఆర్ట్స్,నరసింహాచార్య సాధన సాహితీస్రవంతి..తదితరులను సత్కరించారు. సాధన నరసింహాచార్య, ఆచార్య సాగికమలకారశర్మ, ,ఆచార్యఫణీంద్ర,మరుమాముల దత్తాత్రేయశర్మ, డా.పి.లలితవాణి- కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.



# బాక్స్ డ్రైన్తో వరద నీటి సమస్యకు పరిష్కారం : కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: బాక్స్ డ్రైన్ తో వరద నీటి సమస్యకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు.శనివారం ఆమె, చర్లపల్లి డివిజన్ లోని డీ మార్ట్ నుండి శివసాయి నగర్ వరకు నూతనంగా చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాలు దృష్టిలో ఉంచుకుని బాక్స్ డ్రైన్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వరూప, కాంగ్రెస్ నాయకులు ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కోయంబత్తూరులో మెగా టౌన్‌షిప్ ప్రాజెక్టును ప్రకటించిన జి స్క్వేర్ గ్రూప్

## -714 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాజెక్టులో 3000 కంటే ఎక్కువ ప్లాట్లు

హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జి స్క్వేర్ గ్రూప్, ప్లాట్లు , మిశ్రమ వినియోగ అభివృద్ధిని కలిపే విశాలమైన టౌన్షిప్ ప్రాజెక్ట్ అయిన జి స్క్వేర్ సెవెన్ హిల్స్ను ప్రకటించింది. రాకిండో నుండి 714 ఎకరాల ప్రాజెక్ట్ను సొంతం చేసుకోవడమనేది కోయంబత్తూరును ప్రధాన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మార్చే భారీ పెట్టుబడుల శ్రేణిలో తాజాది. కోవై హిల్స్ ప్రాజెక్ట్, ఇప్పుడు జి స్క్వేర్ సెవెన్ హిల్స్ గా పేరు మార్చబడింది. ఇది 714 ఎకరాల విస్తీర్ణంలో ఉంది, దీని మొదటి దశలో 406 ఎకరాలు అభివృద్ధి చేస్తారు. ఈ ప్రాజెక్ట్ గురించి జి స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బాల రామజేయం మాట్లాడుతూ, కోయంబత్తూరులో మా మెగా సెవెన్ హిల్స్ ప్రాజెక్ట్ను ప్రకటించడం పట్ల మేము సంతోషంగా ఉన్నాము. అపారమైన సంభావ్యత , ప్లాట్లకు బలమైన డిమాండ్ ఉన్న నగరంలో వృద్ధి మరియు అభివృద్ధిని సాధ్యం చేయాలనే మా నిబద్ధతను ఇది ప్రదర్శిస్తుంది. రియల్ ఎస్టేట్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థగా , కీలకమైన ప్రదేశాలలో ప్రీమియం, నిర్మించడానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లను అందించడమే మా లక్ష్యం. ఈ 714 ఎకరాల టౌన్షిప్లో వాణిజ్య మరియు నివాస ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పెద్ద భాగస్వామ్యాల కోసం కూడా జి స్క్వేర్ అవకాశాలను తెరిచి ఉంచింది అని అన్నారు, ఈ అభివృద్ధి ఆధ్యాత్మిక పర్యాటకులను మరియు వెల్నెస్ కోరుకునేవారిని ఆకర్షించడానికి అనువైన స్థానంలో ఉంది, ఇది ఒక ప్రసిద్ధ వెల్నెస్ గమ్యస్థానం, ఇషా యోగా సెంటర్, ఆధ్యాత్మక కేంద్రాలైన గురువాయూర్ మరియు కేరళకు ప్రవేశ ద్వారంలా వెలుగొందుతున్న శబరిమల వంటి ప్రదేశాలకు వచ్చే వారికి అనుకూలంగా ఉంటుంది, ఈ ప్రాజెక్ట్ భారతదేశం యొక్క జనాభా మార్పు సమస్యను కూడా పరిష్కరిస్తుంది, ఐక్యరాజ్యసమితి జనాభా నిధి, వృద్ధుల జనాభా పెరుగుదలను 2022లో 149 మిలియన్ల నుండి 2050 నాటికి 347 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేసింది, ఇది సమ్మిళిత , బాగా అనుసంధానిం చబడిన సీనియర్ లివింగ్ గమ్యస్థానాలకు పెరుగుతున్న డిమాండ్ను వెల్లడిస్తుంది.




# ఎస్.ఇందిరకు అనువర్తిత గణితంలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్. ఇందిర డాక్టరేట్ కు అర్హత సాధించారు. లంబ కోన్ పై ఎంహెచ్డీ నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యలపై డబుల్ డిఫ్యూజన్ ప్రభావాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన గణిత నమూనా, నానోఫ్లూయిడ్ డైనమిక్స్ రంగానికి గణనీయమైన కృషిని సూచిస్తోంది.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇందిర పాక్షిక అవకలన సమీకరణాలను డైమెన్షనల్ కాని సాధారణ అవకలన సమీకరణాలుగా రూపొందించడం, మార్చడం ద్వారా బలమైన గణన చట్రాలను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. షూటింగ్ టెక్నిక్ తో కలిపి నాల్గవ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతిని ఉపయోగించి వీటిని పరిష్కరించారన్నారు.ఆమె నిశితమైన విశ్లేషణ వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్ లను అన్వేషించిందని, మ్యాట్ ల్యాబ్, మేథమెటికా ఉపయోగించి నిర్వహించిన సంఖ్యా అనుకరణల ద్వారా కొత్త అంతర్దృష్టులను అందిస్తోందని తెలియజేశారు.
డాక్టర్ ఇందిర సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ ఇందిర సాధించిన విజయం, అత్యాధునిక పరిశోధనలను పెంపొందించడానికి, విభాగాలలో నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి గీతం దృఢమైన నిబద్ధతను చాటిచెబుతోందన్నారు.

# టీపీసీసీ చీఫ్‌ను కలిసిన మందుముల పరమేశ్వర్‌రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్కుమార్గౌడ్ను శనివారం ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి కలిశారు. ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జీ వజ్రేష్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, భూపతి రెడ్డిలు పీసీసీ చీఫ్ మహేష్కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉప్పల్ నియోజక వర్గం అభివృద్ధికి నిధుల విడుదల, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు అనంతరం వీరందరూ కలిసి అక్కడే అల్పాహారం చేశారు

# హైదరాబాద్‌లో పిఎస్కో తొలి స్టోర్ ప్రారంభం: ప్రీమియం కిడ్స్ ఎథ్నిక్ వేర్‌కు కొత్త చిరునామా



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రీమియం కిడ్స్ ఎథ్నిక్ వేర్ రంగంలో ప్రముఖంగా ఎదుగుతున్న పీ ఎస్కో బ్రాండ్, తన తొలి తెలంగాణ స్టోర్ను జివికె మాల్, బంజారా హిల్స్లో ప్రారంభించింది.పూజా బిహాని కనోరియా మరియు సలౌని గుప్తా బిహాని అనే యువ మహిళలు ప్రారంభించిన ఈ బ్రాండ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. బాలీవుడ్ తారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ హస్తులు వరకు ఈ బ్రాండ్కు అభిమానులుగా మారారు.ఈ స్టోర్ను రాపిడ్ కార్ప్ ద్వారా ఫ్రాంచైజీగా తెరిచారు. హైదరాబాద్లో శ్రీమతి లతా అగర్వాల్ మరియు వారి కుమార్తె అక్షిత నహార్ సంయుక్తంగా దీనిని నడుపుతున్నారు. ప్రారంభోత్సవానికి గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రియాంక చిగురుపాటి ముఖ్య అతిథిగా ఉన్నారు.ఆధునిక పిల్లల దుస్తుల్లో సంప్రదాయం, తను సమపాళ్లలో మేళవించడమే మా ప్రత్యేకత, అని బ్రాండ్ స్థాపకులు అన్నారు. భారత మెట్రో నగరాలు, మధ్యప్రాచ్యంలో విస్తరణ

# సామాజిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ

**- హనుమాన్ ఆలయంలో విగ్రహాల ఏర్పాటు - ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెల పంపిణీ**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి**




కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ఆడబిడ్డల వివాహాలకు ఉచితంగా పుస్తెమెట్టలను ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి దంపతులు కొంతకాలం నుండి పంపిణీ చేస్తున్నరు. 33 కుటుంబాలకు అందజేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం తమ వంతు సహాయంగా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. ఈనెల ఐదు నా జరిగిన సీతారాముల కళ్యాణ్ మహోత్సవంలో హనుమాన్ మందిరము లో సీతారాముల లక్ష్మణ హనుమాన్ విగ్రహాల ఏర్పాటు. సీతారాముల కళ్యాణ ము నిర్వహించారు . ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామానికి తన వంతు సహాయంగా గ్రామంలోని పేదల కోసం సేవ చేయడం ఆధ్యాత్మిక కార్యక్రమాలు



నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆయిల్ రెడ్డి గారి నాగరాణి నరసింహారెడ్డిలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు, మామిడిపల్లి, సింగీతం, రాయిపల్లి, సిరూర్ తోపాటు వివిధ గ్రామాలలో శనివారం నాడు బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు బక్రీద్ ప్రార్థనలు నిర్వహించారు. మామిడిపల్లి గ్రామంలో ఈద్గా వద్ద ముస్లీం మతపెద్దలు, యువకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయము నుండి ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు ఒకరిని ఒకరు అలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల మాజీ కో అప్షన్ మెంబర్, సీనియర్ నాయకులు సాధక్ పటేల్, మండల టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్, మరియు మత పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ లో, (ఆరవ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్ వరకు) అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని పోతులబొగుడ శివారులో గల, తెలంగాణ మోడల్ పాఠశాల/ కళాశాలలో,ఆరవ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్ వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు బైపిసి, ఎంపీసీ, సిఇసి, కోర్సులలో చేరుటకు, దరఖాస్తు చేసుకోవాలని, ప్రిన్సిపాల్, ఎం దీన తెలిపినారు.

నోట్. అమ్మాయిలకు( 9 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ) హాస్టల్ సౌకర్యం కలదు .వివరాలకు 7 5 6 9 3 8 2 7 0 4 సంప్రదించగలరు.

# మండలాలకు పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి. డీఈఓ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లాలోని మొత్తం 29 మండలాలకు మొదటి విడత పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి అయిందని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) తక్షణమే ఆయా మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలను పంపిణీ చేయాలని ఆదేశించారు. జూన్‌లో పాఠశాలలు ప్రారంభమయ్యే రోజు నుంచే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ప్రతి ఎంఈవో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యా సంవత్సరం తొలి రోజే పుస్తకాలను అందించడం ద్వారా విద్యార్థులలో ఆసక్తి పెరిగే అవకాశం ఉందని డీఈవో అభిప్రాయపడ్డారు.



విద్యార్థుల శిక్షణలో అడ్డంకులు రాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు.

# జూలై 7న గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాలు

**: ఎం.ఎస్.పి జాతీయ నాయకులు,జిల్లా ఇంచార్జీ మంద కుమార్ మాదిగ**

సిద్దిపేట:మేజర్ న్యూస్:జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహిద్దామని ఎం ఎస్ పి జాతీయ నాయకులు,సిద్దిపేట జిల్లా ఇంచార్జీ మంద కుమార్ మాదిగ అన్నారు.ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జిల్లా ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ,ఎం.ఎస్.ఎఫ్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మంద కుమార్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో సిద్దిపేట జిల్లాలోని అన్ని గ్రామాల, మండలాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంకై కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహిస్తామన్నారు.నెల రోజులపాటు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా శ్రమిద్దామని పిలుపునిచ్చారు.నూతన కమిటీల ఏర్పాటుతో ఒక సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి జిల్లా ఇంచార్జీ బొచ్చు తిరుపతి మాదిగ,ఎంఎస్పి సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకులు మల్లిగారి యాదగిరి మాదిగ,ఎంఎంఎస్ జాతీయ నాయకులు జేపీ.లత మాదిగ, ఎంఎస్పి సీనియర్ ఎంఎస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్క పరశురాం మాదిగ,ఎంఎస్పి సీనియర్ నాయకులు మైస రాములు,ఎంఎస్పి సీనియర్ నాయకులు చింతకింది పరశు రాములు,మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత,ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు జెరిపోతుల లక్ష్మణ్,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సుంచు రమేష్,ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి సింధు, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు సుందరగిరి



భాస్కర్,జిల్లా సహాయ కార్యదర్శి కందికట్ల రాజు, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ మహేష్, ములుగు మండలాధ్యక్షులు మహేష్,జగదేవ్ పూర్ మండలాధ్యక్షులు రాజు,కుకునూరు పల్లి మండలాధ్యక్షులు కిషన్, దౌల్తాబాద్ మండలాధ్యక్షులు దేవగిరి స్వామి,మిరుదొడ్డి మండలాధ్యక్షులు ఘటన శాంతి కుమార్,కొండపాక మండలాధ్యక్షులు చంద్రశేఖర్,బెజ్జకి మండలాధ్యక్షులు వడ్లూరు పరశు రాములు,చిన్నకోడూరు మండలం రంగరాజన్, అక్కన్నపేట మండల ఎం ఎస్ పి అధ్యక్షులు జెన్నీ రవీందర్,వర్గల్ మండలాధ్యక్షులు నవీన్,మ%శీ%కాల బాలయ్య,రాజు, మాదిగ శివ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్

## – ప్రముఖ వ్యాపారవేత్త ఎండి వాజిద్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ పరిదిలోని ఎంఆర్ఎఫ్ పరిశ్రమ వద్ద నయబ్ వెంచర్లో మజీద్ అన్వర్ సాహ్ లో బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నయాబు గ్రూప్ సంస్థ ఫౌండర్ డాక్టర్ అల్హాజీ ఎండి వాజిద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ చాలా గొప్ప పండుగ, ఈ పవిత్ర మాసంలోనే ముస్లింల పరమ పవిత్రమైన మక్కానగరం ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే లక్షలాది మంది హాజీలతో కళకళలాడుతుందన్నారు. అక్కడ అడుగు పెట్టగానే ఇక తమ జీవితం ధన్యమైపోయిందని భావించడం జరుగుతుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఒకరికొకరు అలైబలై ఇచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కలీం, పజిల్, వజాహిద్, కిజర్, నసిరి మౌలానా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ





రామాయంపేట మేజర్ న్యూస్ :రామాయంపేట నిజాంపేట మండలాల్లోని శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా లో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ ను కొలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు బషీరుద్దీన్ హాలీం హైమద్ ఫిరోజ్ ఖాన్ మైనుద్దీన్, ఏక్బాల్,ఇబ్రహీం,మాజీ కోఆప్షన్ అబ్దుల్ అజీజ్,నసీరుద్దీన్, తలహా, సిద్ధిక్,బాబు మియా, షాదుల్లా,ఖలీల్, అజీజ్, రఫిక్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.